

టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ గురించి దిశా నిర్దేశం చేసిన

## జిల్లా జెడ్పి చైర్పర్సన్ దావ వసంత

7 లో..




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శనివారం 19-4-2025 పేజీలు : 7


# ఎల్ఆర్ఎస్ తెచ్చిన తంటా




7 లో..

కోల్‌సిటీ, ఏప్రిల్ 18: సామాన్యులకు ఎల్ఆర్ఎస్ ఇప్పుడు కొత్త తంటాను తెచ్చిపెట్టింది. పైసాపైసా పోగు చేసుకుని ఇల్లు కట్టుకుందామని కొనుగోలు చేసిన ఇంటి స్థలాలు నిషేధిత జాబితాలో చూపిస్తుండడతో సామాన్యులు లబోదిబోమంటున్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్, మున్సిపాలిటీల మధ్య సమన్వయ లోపం సామాన్యుడికి శాపంగా మారింది. ప్రభుత్వం నుంచి మార్కెట్ రేటుపై స్థలాలు కొనుగోలు చేసి కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలు, పట్టాదారుల నుంచి కొనుగోలు చేసిన భూములను సైతం గుడ్డిగా ప్రొహిబిటెడ్‌లో చేర్చారు.

- వేల ప్లాట్లు నిషేధిత జాబితాలోకి... - రామగుండంలో ఇష్టానుసారంగా ప్రొహిబిటెడ్‌లో చేర్చిన యంత్రాంగం
- కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలన్నీ నిషేధిత జాబితాలోనే... - ఆందోళన చెందుతున్న సామాన్య జనం
- కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు - డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేసినా మళ్లీ అదే తంతు - రిజిస్ట్రేషన్లపైనా ప్రభావం - చేతులెత్తేస్తున్న మున్సిపల్ యంత్రాంగం

# చెరువులో పడి బాలుడు గల్లంతు.?

### - గజ ఇతగాళ్లతో గాలింపు చర్యలు



**మల్లాపూర్ ఏప్రిల్ 18,ప్రజాజ్యోతి:** 13 సంవత్సరాల బాలుడు చేరవులో పడి గల్లంతైన ఘటన మండలంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన పుట్ట పోశయ్య-కవిత లకి ఇద్దరు కుమారులు. మొదటి కుమారుడు రాజేష్(13) మండలంలోని మోగిలిపేట్ గ్రామంలో వల్ల చిన్న నాన్న దగ్గర ఉండి ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి విద్య అభ్యసిస్తున్నాడు. గత 8రోజుల క్రితం సెలవు పై మల్లాపూర్ లో ఉన్న తల్లిదండ్రుల వద్దకు వచ్చాడు.శుక్రవారం మల్లాపూర్-గుండంపల్లి మార్గ మద్యంలో ఉన్న లింగన్న చెరువు ప్రాంతంలో పశువుల కాపరికి సహాయకుడిగా వెళ్లిన బాలుడు ఆచూకీ తోరకకపోవడంతో గాలింపు చెర్యలు చేపట్టారు.అతనికి కోసం వెతుకుతున్న క్రమంలో చెరువు ఒడ్డు పైన బాలుడి బట్టలు,చెప్పులు కనిపించడంతో చెరువులో దిగి గల్లంతయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బాలుడి ఆచూకీ కోసం గజ ఈతగాల్ల సహాయంతో పోలీసులు చెరువులో గాలింపు చర్యలు చేపట్టినట్లు మల్లాపూర్ ఎస్ ఐ రాజు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ముడుసు ఓదెలును పరామర్శించిన తిరుపతి యాదవ్

రామగిరి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :



రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ ముడుసు ఓదెలు అనారోగ్యంతో బాధపడుతుండగా, శుక్రవారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఓదెలు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత వనం.రామచందర్ రావు తో పాటు మాజీ సర్పంచ్‌లు ఏల్లె రామ్మూర్తి, ఎరుకల బాపురావు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చొరవతో వైద్య సహాయం


**- దాసరి ఓదెలుకు రూ.1.30 లక్షల ఎల్‌ఓసీ మంజూరు**

రామగిరి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)



:తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో, మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం, లద్నపూర్ గ్రామానికి చెందిన దాసరి ఓదెలుకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 1,30,000 విలువైన ఎల్ఓసీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు చేయబడింది. ప్రస్తుతం ఓదెలు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి సహాయకులు ఓదలు కుటుంబ సభ్యులకు ఎల్ఓసి ధ్రువీకరణ పత్రం అందజేశారు. వైద్య సహాయం అందించినందుకు దాసరి ఓదెలు కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## దళిత రత్న అవార్డు గ్రహీత బత్తుల పాండు కి సన్మానం



జమ్మికుంట, ఏప్రిల్18( ప్రజాజ్యోతి ):

జమ్మికుంట పట్టణంలోని స్థానిక చాణిక్య డిగ్రీ కళాశాలలో దళిత రత్న అవార్డు గ్రహీత బత్తుల పాండు కి జమ్మికుంట మండలంలోని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు గ్రహీత బత్తుల పాండు గారికి సన్మానం చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని పలు సామాజిక ఉద్యమాలలో, దళిత బహుజన ఉద్యమంలో పాల్గొని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉద్యమాలు నడిపించినందుకు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్ళినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అంబేద్కర్ జయంతి రోజున హైదరాబాద్ రవీంద్రభారతిలో బత్తుల పాండు కి దళిత రత్న అవార్డు ప్రభుత్వ అధికారుల చేతుల మీదుగా ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట రవీందర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మైస సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి వేణు, నియోజకవర్గ ఇంచార్జి రాచపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేయండి

**- రామగిరిలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశం**

**- మండల అధ్యక్షుడు రవీందర్**


రామగిరి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):



బీఆర్ఎస్ పార్టీ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేయాలని మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్ తెలిపారు. శుక్రవారం రామగిరి సెంటినరీ కాలనీలోని విన్నీ బాంకెట్ హాల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ, ఈ నెల 27న జరగనున్న రజతోత్సవ సభను ఘనంగా నిర్వహించేందుకు మంథని నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మార్గదర్శకత్వంలో రామగిరి మండలంలో ఈ సన్నాహక సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. సభ విజయవంతం కావాలంటే ప్రతి గ్రామంలో కార్యాచరణ ప్రారంభించాలని, నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం, యువజన నేతలు అందరూ సమిష్టిగా ముందుకు రావాలన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు గుర్తు చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో కమన్పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, సిద్దనరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు కాపరబోయిన భాస్కర్, మాజీ సర్పంచ్ జగన్నాథం హరీష్ నాయకులు మ్యాదరబోయిన కుమార్ యాదవ్, దుబ్బాక సత్య రెడ్డి, రోడ్డ శ్రీనివాస్, బుర్ర శంకర్ గౌడ్, ఆసం తిరుపతి, వేగోళపు మల్లయ్య గౌడ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏఎంసి చైర్ పర్సన్

జమ్మికుంట, ఏప్రిల్18( ప్రజాజ్యోతి ):




కమలాపూర్ మండల కేంద్రంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాజరైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పద్మశ్రీ అవార్డు అందుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపి, తన అలుపెరుగని పోరాటంతో ఎస్సీ వర్గీకరణ కు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు..ఈ సందర్భంగా పుల్లూరి స్వప్న - సదానందం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల క్రితం రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి మాదిగ జాతికి విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లలో జరుగుతున్న అన్యాయాన్ని ఊరు ఊరుణ వాడ వాడన తిరిగి సైకిల్ యాత్రల పాదయాత్రలు చేసి దళిత బిడ్డలకు జరుగుతున్న అన్యాయాన్ని అర్థమయ్యే విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లి నేడు ఎస్సీ వర్గీకరణకు కృషిచేసిన మందకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకట్ స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో వడ్ల కటింగ్ తో రైతులకు తీవ్ర నష్టం జరిగింది

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :

సుల్తానాబాద్ మండలం నారాయణరావు పల్లె, గొల్లపల్లి, సాంబయ్య పల్లి, ఐతరాజు పల్లి, భూపతిపూర్, గర్రెపల్లి, బొంతకుంటపల్లి, నరసయ్య పల్లి, నీరుకుల్ల, గట్టేపల్లి, కదంబాపూర్, తొగర్రాయి గ్రామాల్లో శుక్రవారం సింగిల్ విండో, ఐకెపి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి పండించిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్ ల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడినారో ప్రజలందరికీ తెలుసు అన్నారు. తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని చెప్పారు. అధికారంలో లేనప్పుడు వడ్ల కటింగ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, ఎమ్మెల్యేగా గెలిచినాక మాటకు కట్టుబడి ఎక్కడ కటింగ్లు లేకుండా వడ్ల కొనుగోలు జరుపుతున్నామని చెప్పారు. సెంటర్లోకి ధాన్యం తీసుకువచ్చి తక్ పట్టీలను పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చని, 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే గారు చెప్పారు. ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని చెప్పారు. గత సీజన్లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వం రైతులకు 1234 కోట్ల రూపాయలు అందించగా, అందులో ఒక్క పెద్దపల్లి నియోజకవర్గంలోనే అత్యధికంగా 59 కోట్ల 15 లక్షల రూపాయల బోనస్ ను రైతులు పొందారని చెప్పారు. అకాల వర్షాల వల్ల దురదృష్టవశాత్తు పంటలకు నష్టం జరిగితే రైతులు అధైర్య పడవద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. దెబ్బతిన్న వడ్లను కూడా కొనుగోలు చేసే విధంగా కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని చెప్పారు.సుల్తానాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్లకు గాను రూ.1.52 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ సందీప్ రావు, కోట వీణ రామ్ రెడ్డి, శ్రీగిరి శ్రీనివాస్,మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, డిపిఎం నాగేశ్వర్ రావు, ఏపిఎం లు శ్రీనివాస్ గీత సింగిల్ విండో సీఈవోలు బొంగోని శంకర్ బూరుగు సంతోష్ మహమ్మద్ నబియోద్దీన్ అధికారులు కాంగ్రెస్ నాయకులు పన్నాల రాములు, కల్వేపల్లి జానీ, తిరుమల్ రావు, గుజ్జెట్టి వెంకన్న, బండారి రమేష్, బక్కయ్య, రాజి రెడ్డి, తిరుపతి రెడ్డి, పులి వెంకటేషం, బొజ్జ అజయ్, చంద్రయ్య,మురళి,విజేందర్, ఆర్వకొండ సాగర్, గడ్డం అనిల్, పోచంపల్లి రాజు, రమేష్, సతీష్, సంపత్ రావు, రాజు, సందీప్, చక్రధర్, సతీష్, రాజన్న, శ్రీనివాస్ రావు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన

## - కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్ రూరల్,ఏప్రిల్ 18,ప్రజాజ్యోతి:** మండలంలోని దుర్షేడు,మోగ్దుంపూర్,జూబ్లీ నగర్,చెర్ల బూత్కూర్, నగునూరు గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు,ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి సాగునీరు అందక పంటలు ఎండి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు,చలో నారాయణపూర్ పేరుతో పాదయాత్ర చేపట్టి కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు సాగునీటికి ఇబ్బంది లేకుండా త్వరలో పోరుబాట చేపడుతామని తెలిపారు,దుర్షెడ్,మోగ్ధంపూర్ గ్రామాలకు చెందిన రైతులు వారి వరి ధాన్యాన్ని అధికారులు స్థానిక మిల్లులకు కేటాయించకుండా దూరంగా ఉన్న ప్రాంతాల్లో కేటాయించారని దాని వల్ల రవాణా భారం పెరుగుతుందని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి సమస్యను వివరించగా వారు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.సరిపడ గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నయా లేవ అని అధికారులను అడి తెలుసుకున్నారు.ధాన్యం 12% వరకు తేమ వచ్చిందని ఈ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.మా ప్రభుత్వం హయాంలో 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని కానీ ఇప్పుడు 30 లక్షల కే పడిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఫ్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి,దుర్షెడ్ ఫ్యాక్స్ చైర్మన్ తోట తిరుపతి,వైస్ చైర్మన్ గోనె నరసయ్య,మాజీ సర్పంచులు జక్కం నరసయ్య, దబ్బుట రమణారెడ్డి,ఉప్పుల శ్రీధర్,రుద్ర రాము, మాజీ ఎంపీటీసీలు భోగ తిరుపతి,లింగారెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్,నాయకులు పాషా,భద్రయ్య, సాయిళ్ళ మహేందర్,ఎంపీడీవో సంజీవరావు, ఎంఏఓ బి. సత్యం,ఏఈఓ లు స్వర్ణలత,జాఫర్ ఉల్లా ఖాన్,దుర్షెడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక



**సుల్తానాబాద్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పూసాల లో అతి పురాతనమైన లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ నూతన కమిటీ శుక్రవారం దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ , నూతన పాలకమండలి దేవాలయ చైర్మన్ గా పురం హరికిషన్, డైరెక్టర్ లు, చొప్పరి సుమన్, గడ్డం శంకర్ గౌడ్, బొజ్జ రమేష్, కలువల స్వరూప, పురోహితులు ప్రద్యుమ్న చారి లను ప్రమాణ స్వీకారం చేయించారు. ఇట్టి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. పదవి ఆకాంక్షతో కాకుండా దేవునికి సేవ చేయాలనే దృక్పథంతో ఉండాలని కోరారు. అనంతరం నూతన కమిటీని శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఇట్టి ఎన్నికకు సహకరించిన పెద్దలకు కమిటీ సభ్యులకు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, పద్నాలుగవ వార్డు మాజీ కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్,బిరదు కృష్ణ, పదమూడవ వార్డు ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు సిద్ధ తిరుపతి, శంభు లింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ వేగోళం శంకర్ గౌడ్, వలస నీలయ్య,వేగోళం శ్రీనివాస్, లంక శంకర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, సంతాన వేణుగోపాల స్వామి చైర్మన్ పల్ల మురళి, శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ,కోయ్యడ రమేష్, అమిరి శెట్టి రాజలింగం, సామల హరికృష్ణ, ఉస్తేం రవీందర్, కుమార్ కిషోర్, కనుకుంట్ల శ్రీనివాస్ వేగోళం కరుణాకర్, నాగరాజు, మిట్టపల్లి సదానందం, అమిరి శెట్టి తిరుపతి, గడ్డం అంజి, వైద్య లక్ష్మణ్, వైద్య శివకృష్ణ, పూసాలఅంజయ్య, కంకణాల తిరుపతిపూసాల సురేష్, గుర్రం కనకభూషణం, చొప్పరి లక్ష్మీరాజం చొప్పరి రాజలింగం చొప్పరి శ్రీనివాస్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సుద్దాల రైతు సమన్వయ సమితి అధ్యక్షునికి ఘణనివాలి



**కోనరావుపేట: ఏప్రిల్.18(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోనిసుద్దాల %దీ=దా% నాయకులు నీరటి రాములు ఇటీవల ఆక్సిడెంట్ లో గాయపడి మృత్యువుతో పోరాడి హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు.%దీ=దా% కోనరావుపేట మండల్ అధ్యక్షులు మల్యాల దేవయ్యగారు నీరటి రాములు భౌతిక కాయం వద్ద నివాళులు అర్పించి పార్టీకి రాములు చేసిన సేవలు నెమరు వేసుకున్నారు... తెలంగాణ ఉద్యమం లో క్రియాశీలకంగా పాల్గొన్న రాములు గ్రామ అధ్యక్షులుగా, రైతు సమన్వయ అధ్యక్షులు గా సేవలు అందించారు... గ్రామం లో చాల మందికి తన సేవలు అందించారు తన కుటుంబాన్ని ఓదార్చారు. పార్టీ అండగా ఉంట్టుంది అని భరోసా ఇచ్చారు.. మల్యాల దేవయ్య తోపాటుగా నాయకులు గ్రామ అధ్యక్షులు వంగాల శ్రీనివాస్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు గోపు పర్శరాములు, మాజి సర్పంచ్ మంతెన సంతోష్, మాసం సుమన్, ప్రదీప్, రవి, నాగరాజు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కాదాసు అంజయ్య, మాజీ సర్పంచ్ మంజుల,రాజయ్య తదితరులు నివాళులు అర్పించారు.

# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



**చొప్పదండి, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలో శుక్రవారం అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది స్మారకార్థం దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నారు.అగ్నిమాపక అధికారి పవన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పెట్రోల్ బంకులు, రైస్ ఇండస్ట్రీ లలో అగ్ని ప్రమాదాలు జరగకుండా, ఒకవేళ ఏదైనా అనుకోని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎల్ ఎఫ్ ఎం.కిషన్, డి .సాగర్ టి. సందీప్. కె.సతీష్ పాల్గొన్నారు.

# కోనరావుపేట హెచ్.పీ గ్యాస్ ఆటో, టాటా ఏసీ డి



**కోనరావుపేట: ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):**మండలంలోని నిజామాబాదు ఎల్లమ్మ కమన్ సమీపంలో ఉదయం హెచ్పి (%న్గా%)గ్యాస్ ఆటో, టాటా ఏసీ డికొన్నాయి.ఈ ప్రమాదంలో కొలనూరు గ్రామానికి చెందిన మాసం సుదర్శన్ సుధమల్ల శిల్ప ,మాసం లాస్య కు తీవ్ర గాయాలు కాగా 108 లో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బీరప్ప జాతరలో చల్మెడ









**కోనరావుపేట:ఏప్రిల్.18(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని నిమ్మపల్లి (గొల్లపల్లి) గ్రామంలో బీరప్ప జాతరకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి బీరప్ప జాతర నిర్వాహకులు, గ్రామస్తులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో ఛైర్మన్ బండ నర్సయ్య, మండల అధ్యక్షుడు దేవయ్య, మ్యాకల ఎల్లయ్య, సీనియర్ నాయకులు కదిరే శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, తాజా మాజీ సర్పంచ్ వంశీరావు గోపు పరశురామ్ , గంగాధర్, మందాల శ్రీనివాస్, శివతేజ, అశోక్ తదితరులు ఉన్నారు.

# వేణుగోపాల స్వామి దేవాలయాన్ని అన్నమయ్య 12 వ తరం వారసుల సందర్శన



**కరీంనగర్ రూరల్,ఏప్రిల్ 18,ప్రజాజ్యోతి:** దుర్షేడ్ గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి మరకతలింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయన్ని శుక్రవారం అన్నమయ్య 12 వ తరం వారసులు శ్రీమాన్ తాళ్లపాక స్వామిజీ సతీసమేతంగా సందర్శించారు,ఈ సందర్భంగా వారు శంకరునికి రుద్రాభిషేకము ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి మహత్యము భగవద్గీత గురించి ఉపదేశములు చేశారు,ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి దేవరాజ్ ప్రశాంత్ శర్మ చిగురాల మధుసూదనాచార్యులు,మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు,నందాల తిరుపతి గౌడ్, అరవింద్ గౌడ,పవన్,భక్తులు పాల్గొన్నారు,

# ధర్మ పరిరక్షణ ధ్యేయంగా పలువురికి ఆదర్శంగా నిలిచిన ఆచార్యులు

**సుల్తానాబాద్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** సత్ సంప్రదాయ పరిరక్షణ సభ పేరిట ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో పాటు దక్షిన భారతదేశంలోని అనేకమంది పండితులకు శిక్షణ ఇచ్చిన మహనీయుడు శ్రీరంగం నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాస రఘునాథ ఆచార్యులవారనీ సుల్తానాబాద్ వికాస తరంగిణి కోఆర్డినేటర్ సాదుల సుగుణాకర్ అన్నారు. ఆచార్య రఘునాథచార్యుల శత తిరునక్షత్ర జయంతి వేడుకలను పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.. వికాస తరంగిణి ప్రజ్ఞ కోఆర్డినేటర్, రిటైర్డ్ ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీరంగం నల్లాన్ చక్రవర్తుల వనజ వెంకటరమణ దంపతుల నివాసంలో శుక్రవారం రఘునాథ చారుల వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళులర్పించారు. ఆయన ధర్మ పరిరక్షణ కోసం సంప్రదాయ పరిరక్షణ కోసం చేపట్టిన కార్యక్రమాలను, వారు రచించిన గ్రంథాలను ప్రస్తావిస్తూ ఆయన సేవలను కొనియాడారు. రఘునాథ ఆచార్యుల వారి శతజయంతి



ఉత్సవాల పురస్కరించుకొని ఈనెల 20న వరంగల్లో ఏర్పాటు చేస్తున్న సభలో చిన్న జీయర్ స్వామి వారు పాల్గొంటున్నారని పలువురు పండితులకు రఘునాథ చార్ల వారి పురస్కారాలను ప్రదానం చేస్తారని సుగుణాకర్ తెలిపారు అనంతరం పలువురు భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అన్నమనేని సప్న, సుగుణ, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, సునీత, చిట్టక్క తదితరులు పాల్గొన్నారు.

# అడ్రియాల ప్రాజెక్ట్‌లో ఉద్యోగుల సంక్షేమంపై సమీక్ష

**రామగిరి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :**
అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్‌లో ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలపై ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నేతృత్వంలో శుక్రవారం జిఎం కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గని సంక్షేమాధికారి ఎల్. రవిచంద్ర ఉద్యోగ విరమణ, టర్మినల్ బెనిఫిట్స్, కారుణ్య నియామకాలు, పదోన్నతులు, క్రమశిక్షణ చర్యలు వంటి అంశాలపై వివరాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిఎం కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ సంక్షేమానికి సంబంధించిన ప్రతీ దరఖాస్తుపై తక్షణ చర్యలు తీసుకోవాలని, టర్మినల్ బెనిఫిట్స్, కారుణ్య నియామకాలలో జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. విశ్రాంత ఉద్యోగులకు వైద్య సేవలపై అవగాహన కల్పించి, అవసరమైన పత్రాలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు పని



చేయాలని, సకాలంలోగ్రాట్యుటీ,సీఎంఆర్ఎఫ్నామినేషన్ వత్రాలుందుబాటులో ఉంచాలనినూచించారు. ఈ సమావేశంలోఎస్వోటుజియం బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి. ఫాటింగ్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గుర్రం.శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్, ఎం.డి.మతీన్ హుస్సేన్, పి.రాజేశం, సురేష్, కార్యాలయ సిబ్బంది రాజు, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**-కటింగ్లకు కాలం చెల్లింది-భారాస పాలనలో నిలువు దోపిడ-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 18:**
ఓదెల మండలంలోని ఉప్పరపల్లి, గోపరపల్లి, హరిపురం, కొలనూరు, లంబాడీ తండా, నాంసానిపల్లి, ఓదెల మరియు జీలకుంట గ్రామాలలో సింగిల్ విండో మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు శ చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు, హమాలీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ స్ఫూర్తికి పూర్తి విరుద్ధంగా ప్రవర్తిస్తుంన్నా బిజెపి

**- కాంగ్రెస్ పార్టీ భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉంది- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**మల్లాపూర్ ఏప్రిల్ 18,ప్రజాజ్యోతి:**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని అమలు పరచడంలో అంబేడ్కర్ స్ఫూర్తికి పూర్తి విరుద్ధంగా ప్రవర్తిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మల్లాపూర్ మండలంలోని గొర్రెపల్లి,వెంకట్రావు పేట్,వేంపల్లి రేగుంట గ్రామాలలో పిసిసి కో-ఆర్డినేటర్ సత్యం గౌడ్ తో కలసి జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన పాదయాత్రలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు జవహర్ లాల్ నెహ్రూ నుండి నేటి వరకు కుడా కాంగ్రెస్ పార్టీ భారత రాజ్యాంగంకు కట్టుబడి ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయమార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ అంతడుపుల పుష్పలత-నర్సయ్య, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు జలపతి రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన



కార్యదర్శి రాజోజి సదానందచారీ,కోటగిరి ఆనంద్ గౌడ్, నాగరాజు, నల్ల రాజన్న,మీటపల్లి జలపాతి రెడ్డి, పోతు శేఖర్, గంగారెడ్డి, కృష్ణారెడ్డి, ముదంపెల్లి శేఖర్, గడ్డం శ్రీనివాస్, ఏనుగు రాజారెడ్డి, జీడి ముత్యమ్, కంచరీ నారాయణ, కిషణగౌడ్ ల తోపాటు మహిళలు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో పిల్లలపై ఒక కన్నేసి ఉంచండి

**చసెల్ పోన్, ద్విచక్రవాహనాలు, బెట్టింగ్ యాప్ , చెరువుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించండి**


**చమొటివేటర్ ,టీచర్ స్వాతి పవన్**

**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్18,(ప్రజాజ్యోతి):**తెలంగాణ మరియు జగిత్యాల జిల్లాలోని ప్రతి ఒక తల్లిదండ్రులకు



విన్నపం ఏమిటి అంటే పిల్లల మంచి భవిష్యత్తు ప్రయోజనాల దృష్ట్యా పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని కొన్ని సూచనలు మొటివేటర్ స్వాతి పవన్ తెలిపారు తను మాట్లాడుతూ 55 రోజుల వేసవి కాలం సెలవులు ఏప్రిల్ 23 నుండి ప్రారంభం అవుతున్న దృష్ట్యా పిల్లలు జాగ్రత్తగా ఉండాలని క్రింది సూచనలు చెప్పారు వేసవి సెలవులలో ఇంటివద్ద ఉంటున్న పిల్లలు ఏమీ చేస్తున్నారు, ఎక్కడికి వెళ్లుతున్నారు అనేది ప్రతి ఒక తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి అని స్వాతిపవన్ అన్నారు కొందరు పిల్లలు వేసవి సెలవులు వచ్చినవి అని తీవ్రమైన ఎండలు ఉన్నవి అని ఈ వేసవి తాపాన్ని తట్టుకోలేక మిత్రులతో కలిసి దగ్గరలో గల చెరువులు, కుంటలు వద్దకు ఈత కొట్టడానికి వెళు తుంటారు ఈ చెరువులలో లోతు ఎంత ఉంటుందో తెలియదు కాబట్టి తల్లిదండ్రులు ఒక కంట కనిపెడుతూ ఉండాలి అని అన్నారు గతంలో కొందరు పిల్లలు ఈత కోసం వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు చాలా వున్నాయి కావున పిల్లల పట్ల చాల జాగ్రత్తగా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు అలాగే పిల్లలు సేలవులే కదా అని ఎండలలో క్రికెట్ అడుతుంటారు వాటిపై కూడా కొంత శ్రద్ధ ఉంచాలి అని అన్నారు ఇలా ఆడాలి అని అనుకుంటే ఉదయం10 లోపు సాయంత్రం 4 తరువాత ఆడితే మంచిది అన్నారు ఎండలో ఆడితే వడ దెబ్బ తగిలే ఆస్కారం వుంటుంది వడదెబ్బ తగిలి ఆరోగ్యాన్ని పాడు చేసుకోకుండా నిడపట్టున ఉండాలని తెలిపారు అలాగే సెల్ ఫోన్ లలో బెట్టింగ్ యాప్స్ లను వాడకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు పాటించాలి అని అన్నారు వేసవి సెలవుల్లో ఇతర గ్రామాలకు వెల్లుతున్నప్పుడు విలువైన వస్తువులు నగదు తమతో తీసుకుని వెళ్ళాలి అని సూచించారు ముఖ్యమైన విషయం ఏమిటి అంటే సెలవుల్లో చిన్న పిల్లలకు ద్విచక్రవాహనం లను నడపడానికి ఇవ్వకపోవడం మంచిది అని తెలిపారు ఒకవేళ పిల్లలు ద్విచక్రవాహనం నడుపుతున్నప్పుడు పోలీసుల దృష్టిలో పడితే తల్లిదండ్రుల పై, వాహన యజమానులపై కేసు అయ్యే ఆస్కారం వుంటుంది కాబట్టి మేజర్ కానీ పిల్లలు వాహనాలు నడపకుండా చూసుకునే బాధ్యత తల్లిదండ్రులదే అని తెలిపారు ఇంకో ముఖ్య విషయం ఏమిటి అంటే పిల్లలు బయట తిరుగుతూ చేడు అలవాట్లకు బానిస కాకుండా చూసుకోవాలి అని తెలిపారు అలాగే ముఖ్యంగా ఆడపిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు ఇంట్లో పిల్లలు వున్నప్పుడు ఏమి చేస్తున్నారో సెల్ పోన్ లను కనిపెడుతూ ఉండాలి అని అన్నారు అలాగే పిల్లలు తెలిసి తెలియని వయస్సులో పక్కదారి పట్టి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అని అన్నారు వీటిపై శ్రద్ధ పెట్టాలని కోరారు పిల్లలు మద్యం,మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచాలని కోరారు ఈ వేసవి సెలవులలో పేరెంట్స్ యొక్క స్వంత గ్రామానికి తీసుకువెళ్లి అక్కడి వింతలు విశేషాలను చూపిస్తూ,నేర్పించాలని అన్నారు పిల్లలకు ఏదైనా పనిలో ఆసక్తి ఉంటే వాటిని నేర్పిస్తే ముందు భవిష్యత్ లో బాగుపడుతారు అని అన్నారు అలాగే తమ తమ పిల్లలని తీసుకొని స్వంత గ్రామాలకు తీసుకెళ్లి తాత నాన్నమ్మ, అమ్మమ్మ వాళ్ళ ఇండ్లకీ పంపి అక్కడి పద్ధతులు నెరిపించాలి ఇలా పంపడం వలన బంధాలు అనుబంధాలు పెరుగుతాయి అని వివరించారు.

## మూల మలుపుల వద్ద గుంతల మయం అయిన రోడ్డు ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 18:**కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పలుచోట్ల మూలమలుపుల వద్ద డాంబర్ రోడ్డు చెడిపోయి గుంతల మాయమై వాహనాల రాకపోకలకు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మండల కేంద్రం కావడంతో వాహనాలు ఎప్పుడు రద్దీతో ఉండి ఆ గుంటల్లో పడి ఆసుపత్రుల పాలవుతున్నారు గుంతలు ఏర్పడి నెలలు గడుస్తున్న సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు చూస్తూ ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు చర్య తీసుకొని గుంతలను పూడ్చి రోడ్డును బాగు చేయాలని ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు.

# అంతర్ జిల్లా దొంగ అరెస్ట్... కేసు చేదించిన పోలీసులు

**- 3.5 తులాల బంగారం స్వాధీనం-నిందితుడు పై గతంలో 85 కేసులు నమోదు**

**-జమ్మికుంట పట్టణ సీఐ బృందాన్ని అభినందించిన ఏసిపి శ్రీనివాస్ జీ**




**జమ్మికుంట, ఏప్రిల్18( ప్రజాజ్యోతి):** జమ్మికుంట పట్టణంలో ఇటీవల అమాయకులకు మాయ మాటలు చెప్పి బంగారం కాజేసిన అంతర్ జిల్లా దొంగని జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి, హెడ్ కానిస్టేబుల్స్ మోహన్,సదయ్య కానిస్టేబుల్ అబ్దుల్ ఖదీర్, శ్రీకాంత్ లు కలిసి 36 గంటలలో ఆరెస్టు చేసి పట్టుకున్నట్లు హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి తెలిపారు. విలేకరుల సమావేశం లో ఏసీబీ శ్రీనివాస్ మాట్లాడుతూ 15 ఏప్రిల్ 2025న వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన అల్లెపురెడ్డి కమలమ్మ తన భర్త కొమిరెడ్డి తో కలిసి హాస్పిటల్లో వైద్యం కోసం వచ్చి బయట కూర్చుని ఉండగా అల్లెపు కృష్ణ 47 సంవత్సరాలు అనే వ్యక్తి వచ్చి తను కనపర్తి కార్యదర్శిని అని మీ దంపతులకు 4000 పెన్షన్ పెట్టిస్తా, మీ ఇద్దరివి ఆధార్ జిరాక్స్ లు కావాలి చెప్పి నమ్మించాడు. అతని మాటలు నమ్మి భర్తఆధార్ కార్డు జిరాక్స్ లకు వెళ్లగా అల్లెపు కృష్ణ అమ్మ నీ ఫోటో తీయాలని ఒంటి మీద బంగారం ఉండకూడదు అని చెప్పి తనని మోసగించి తన మెడలో ఉన్న బంగారపు పుస్తెలతాడు గొలుసు తీసుకుని, రేషన్ కార్డు పత్రాల కోసం 40 రూపాయలు ఇచ్చి మళ్ళీ వస్తా అని చెప్పి అక్కడి నుండి వెళ్ళిపోయి మళ్ళీ బంగారం విలువ 80వేలు ఉంటుందని శ్రీనివాస్ జి తెలిపారు.. నిందితుడైన అల్లెపుకృష్ణ తండ్రి వెంకటయ్య జమ్మికుంటలో 3 కేసులు,హుజురాబాద్ లో 3కేసులు, కరీంనగర్ 10 కేసులు, రాష్ట్ర వ్యాప్తంగా 85 కేసులు ఉన్నాయని తెలిపారు. గతంలో రెండుసార్లు పిడి యాక్ట్ కింద నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించినట్లు తెలిపారు.. అల్లెపు కృష్ణ ఏ గ్రామానికి వెళ్ళినా ఆ గ్రామం యొక్క మహిళలతో ఆ గ్రామం యొక్క పంచాయతీ కార్యదర్శి అని చెప్పి వారికి పెన్షన్ ఇప్పిస్తాన మాయమాటలు చెప్పి వారి దగ్గర నుండి మంగళసూత్రం, నల్లపూసలు లాంటి బంగారు వస్తువులు ఫోటో కి అడ్డు వస్తాయని చెప్పి మళ్లీ ఇస్తానని తన దగ్గర ఉంచుకొని అక్కడ నుండి వెళ్లిపోతాడని అన్నారు.

**మహిళలు జాగ్రత్త వహించాలి : ఏసీపీ శ్రీనివాస్ జీః**

ఒంటరి మహిళలు , వృద్ధులు బయటకు వెల్లెపుడు ఏదో ఒక మాట కలుపుతూ మాయ మాటలు చెప్పి మహిళల దగ్గర ఉన్న బంగారం కాజసేటువంటి వారిని గుర్తించాలని పెన్షన్ ఇతర పథకాలు పెట్టిస్తానని ఎవరైనా చెప్పినట్లయితే నమ్మకూడదని విలువైన ఆభరణాలు ప్రయాణాలలో బయటికి కనబడే విధంగా వేసుకోకూడదని, ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు మీ వద్దకు వచ్చి మీకు పింఛన్ ఇప్పిస్తాను లేదంటే గవర్నమెంట్ సంక్షేమ పథకాలు ఇస్తాను అంటే నమ్మి మీ దగ్గర వస్తువులు ఎవరికి ఇవ్వకూడదని ఏసీపీ శ్రీనివాస్ జీ సూచించారు. బంగారం పోగొట్టుకున్న 36 గంటల్లోపే నిందితుడిని పట్టుకున్న జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి, హెడ్ కానిస్టేబుల్స్ మోహన్,సదయ్య కానిస్టేబుల్ అబ్దుల్ ఖదీర్, శ్రీకాంత్ లను ఏసీపీ శ్రీనివాస్ జీ అభినందించారు..

# లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే

**ప్రతి పేద కుటుంబం సంతోషంగా ఉండటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**

**సన్నబియ్యంతో పేదల కడుపు తీపిని తీర్చిన కారణజన్ముడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ 18:**
పాలకుర్తి మండలం జయ్యారం గ్రామంలో పేద కుటుంబ సభ్యులతో కలిసి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఐటి శాఖ మంత్రి జిల్లా శ్రీధర్ బాబు నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం లబ్దిదారుని ఇంట్లో మధ్యాహన భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం. గృహజ్యోతి పథకం ద్వారా నిరుపేదల ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్.రైతు భరోసా ద్వారా రైతులకు12వేల పెట్టుబడి సహాయం. రైతులకు 2 లక్షల రుణమాఫీ. ప్రజా ప్రభుత్వ తొలి ఏడాదిలోనే 50 వేలకు పైన ప్రభుత్వ ఉద్యోగాలు.ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం.తెలంగాణ రైతంగానికి రక్షణ కవచంగా భూభారతి పథకం. పేద,మధ్యతరగతి ప్రజల ఆరోగ్యమే మహాభాగ్య ంగా 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎస్సి వర్గీకరణకు. బడుగు బలహీన వర్గాల భావితరాల భవిష్యత్తు కోసం బిసిలకు42% రిజర్వేషన్.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకోసం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 5 లక్షల వరకు ఆర్థిక సహాయం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. బిజెపి,బిఆర్ఎస్ ప్రజా ప్రభుత్వం వేశపెడుతున్నసంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక,జిర్ణించుకోలేక ప్రజను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు మండల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# ధాన్యం విక్రయంలో దళారులను నమ్మవద్దు: ఎమ్మెల్యే



**చొప్పదండి,ఏప్రిల్18 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చొప్పదండి, భూపాలపట్నం, రుక్మాపూర్ గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ వడ్లను శుద్ధి చేసి, ప్రభుత్వ గుర్తింపు పొందిన వడ్ల కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోకూడదని హెచ్చరించారు. ప్రభుత్వ మద్దతు ధరను పొందడానికి ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్విండో ఇన్చార్జ్ లక్ష్మణ చారి , అసిస్టెంట్ రిజిస్ట్రార్ జమున, సివిల్ సప్లై డీటీ ఉష, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ , మార్కెట్ ఉపాధ్యక్షులు మునిగాల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ, కాంగ్రెస్ నాయకులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ముద్దం తిరుపతి గౌడ్, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్,పెరుమాండ్ల గంగయ్య ,గుర్రం రాజేందర్ రెడ్డి , సంఘం సి ఈ ఓ కళ్లెం తిరుపతి రెడ్డి,మార్కెట్ సెక్రటరీ రాజేశ్వరి, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసిన అంబాల రాజు



**జమ్మికుంట, ఏప్రిల్18 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఓ పక్షన్ లో ముఖ్యఅతిథిగా హాజరైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు....30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత సుప్రీంకోర్టులో షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధమైన డిమాండ్ అని తీర్పు వచ్చిన తర్వాత భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఒప్పించి రెండు తెలుగు రాష్ట్రాల అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ సాధించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ



**కోనరావుపేట: ఏప్రిల్.18(ప్రజా జ్యోతి):**
మండలం లోని కొండాపూర్ గ్రామానికి చెందిన కేతిరెడ్డి లక్ష్మారెడ్డి గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, అలాగే వెంకట్రావుపేట గ్రామానికి చెందిన సిర్రం ప్రశాంత్ గుండె పోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, అలాగే సుద్దాల గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు నీరటి రాములు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, సుద్దాల గ్రామానికి చెందిన ఎల్లంకి ప్రసాద్ గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,సింగిల్ విండో ఛైర్మన్ బండ నర్సయ్య,మండల అధ్యక్షుడు దేవయ్య సీనియర్ నాయకులు చంద్రయ్య గౌడ్, మంతెన సంతోష్, వంశీ, మల్లేష్, గోపుపరశురామ్, గంగాధర్, కాషావెని మహేష్, ప్రవీణ్ సుమన్, మందల శ్రీనివాస్, గెంట శ్రీనివాస్, శివతేజ, తదితరులు ఉన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మల్లాపూర్ ఏప్రిల్ 18,ప్రజాజ్యోతి:**ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్, రత్నపూర్ గ్రామాలలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శుక్రవారం ప్రారబించారు.ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని తూకంవేసి మిల్లులకు రవాణా చేసి రైతులకు మద్దతుధర అందెవిధంగా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.యం. దేవరాజ్,సి.సి. లక్ష్మీరాజం,వి.ఓ.ఏ.లు స్వప్న, శివకుమార్,కొనుగోలు కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# 25 వసంతాల గులాబీ జాతరను విజయవంతం చేయండి

**-మాజీ ఎమ్మెల్యే కోరుకంటి**

**గోదావరిఖని ,ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** 25 వసంతాల గులాబీ జాతరను విజయవంతం చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు.వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా శుక్రవారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఒక ఫంక్షన్ హాల్ లో లక్ష్మినగర్ పట్టణ కమిటి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ స్థాపించి,ప్రజలను కదిలించి ఉద్యమం చేయకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధాలను నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారని,వచ్చిన అవకాశాన్ని ఆ పార్టీ నాయకులు సద్వినియోగం చేసుకోలేక ఆగమాగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కంటికి రెప్పలా కాపాడిందని,అధికారం కోల్పోయినప్పటికీ ప్రజల వెంటనే ఉంటోందన్నారు.భారత రాష్ట్ర సమితి 25 వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకల్లో



భారీ బహిరంగ సభకు రామగుండం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, వేలాదిగా తరలిరావాలని కోరారు.పార్టీ లక్ష్మి నగర్ అధ్యక్షుడు నూతి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం లో నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు,చల్లా రవీందర్ రెడ్డి,ఆడప శ్రీనివాస్,శ్రీ రామోజీ స్వామి,నాగరాజు,సంజీవ్,సురేష్ కాగితం,గూటం కొమురయ్య పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో పెద్దపల్లి వాసికి చోటు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ 16 :** సంగీత వాయిద్యమైన కీబోర్డ్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరచి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో బోయిని ప్రసాద్ స్థానాన్నిదక్కించుకున్నాడు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరెన్నో ప్రపంచ రికార్డులు అందుకోవాలని పలువురు సంగీత అభిమానులు కోరారు.గత ఏడాది డిసెంబర్ 1వ తేదీన హలేల్ సంగీత పాఠశాల ద్వారా ప్రపంచ స్థాయిలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ మ్యూజిక్ ప్రదర్శన జరిగింది. ఆన్లైన్ మ్యూజిక్ ప్రదర్శనలో పాల్గొన్న 1046 మంది విద్యార్థులు గంట సమయంలో కీబోర్డు వాయించి తమ ప్రతిభను కనబరచుకొని గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం దక్కించుకోగా.. అందులో పెద్దపల్లి ప్రాంతానికి చెందిన భూం నగర్ నివాసి బోయిని ప్రసాద్ కూడా ఉన్నారు. ప్రపంచ




రికార్డు నెలకొల్పిన ఈ బృందంలో వీరి ప్రతిభను గుర్తించిన వరల్డ్ రికార్డు ప్రతినిధులు ఆనంద్ రాజన్, హాలేలు మ్యూజిక్ పాఠశాల వ్యవస్థాపకులు అగస్టీన్ దండింగి ఏప్రిల్ 14 న సర్టిఫికేట్ తో పాటు మెడల్ అందించారు. ఈ ఘనత సాధించిన బోయిని ప్రసాద్ ను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులుఅభినందించి, భవిష్యత్తులో అత్యుత్తమ సంగీత ప్రతిభను ప్రదర్శించి, ప్రపంచ రికార్డులు మరిన్ని పొందాలని దీవించారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**చొప్పదండి, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):** మండలంలోని రుక్మాపూర్, కొలిమికుంట, రాగంపేట, అర్నకొండ, చొప్పదండి, భూపాలపట్నం, వెదురుగట్ట గ్రామాల్లో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. నిర్వాహకులు రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, తాలు తప్ప పేరుతో వారిని ఇబ్బంది పెట్టొద్దని ఎటువంటి కోతలు విధించకుండా కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తూ రైతుల్లో భరోసా కల్పిస్తున్నామని, తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముమ్మాటికి రైతు పక్షపాత ధోరణిలో పరిపాలన కొనసాగిస్తుందన్నారు. పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను వారం రోజుల్లోనే వారి ఖాతాల్లో జమ చేస్తామన్నారు. అనంతరం వెదురుగట్టలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో



పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని ఎండగట్టారు. హోం మంత్రి అమిత్ షా సహా బిజెపి పెద్దలు రాజ్యాంగంపైన చేస్తున్న మూకుమ్మడి దాడిని ప్రతీ భారతీయుడు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు దస్తావేజిలు సమర్పించిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు

**- పెద్దపల్లి తహసిల్దార్ డి.రాజయ్య**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 18:**తప్పుడు దస్తావేజిలు సమర్పించిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని పెద్దపల్లి తహసిల్దార్ డి.రాజయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి భూం నగర్ లోని సర్వే నెంబర్ 694 లో ఉన్న 309 చదరపు గజాల భూమి ఠాకూర్ శంకర్ సింగ్ 2009 లో కొనుగోలు చేశారని, ఆయన మరణం తర్వాత కూతురు ఠాకూర్ మధుమిత, తల్లి ఠాకూర్ శ్యామల తాము మాత్రమే హక్కుదారులమని తప్పుడు పత్రాలు చూపించి, కుమారుడు ఠాకూర్ అభిలాష్ ఉన్నట్లు మరిచి రిలిజ్ రైట్స్ డీడ్ పొందారని తెలిపారు. ఠాకూర్ శంకర్ సింగ్ కుమారుడు ఠాకూర్ అభిలాష్ సైతం అప్పటి కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కిషోర్ బాబుతో కుమ్మక్కై అతని తల్లి శ్యామల చనిపోయినట్లుగా తప్పుడు డెత్ సర్టిఫికెట్ ను సృష్టించి సదరు భూమిని ఠాకూర్ సాయి సంతోష్ కు పెద్దపల్లి సబ్ రిజిస్టర్ ను తప్పుదోవ పట్టిస్తూ విక్రయించారని అన్నారు.ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించినందుకు గాను ఠాకూర్ శంకర్ సింగ్ కుమార్తె ఠాకూర్ మధుమిత ఏ1, భార్య ఠాకూర్ శ్యామల ఏ2, కుమారుడు ఠాకూర్ అభిలాష్ ఏ3, ఠాకూర్ సాయి సంతోష్ ఏ4, ప్రస్తుతం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న కిషోర్ బాబు ఏ5 గా పోలీసులు ఐపిసి 420,409,464,467 సెక్షన్ల కింద ఎఫైర్ నమోదు చేయడం జరిగిందని పెద్దపల్లి తహసిల్దార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# వడ్ల కొనుగోలులో పకడ్బంది చర్యలు

**గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం**

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**గోదావరిఖని , ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):** వడ్ల కొనుగోలు చేయడం లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బంది చర్యలు చేపట్టనున్నట్లు రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు.శుక్రవారం పాలకుర్తి మండలంలోనిబసంత్నగర్,పాలకుర్తి,గుంటూరుపల్లి,ఎల్కలపల్లి,కొత్తపల్లి, రామారావుపల్లి,తక్కలపల్లి,పు ట్నూర్,గుడిపల్లి,జయారం,కుక్కలగూడూరు గ్రామాల లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పిస్తూ దళారులు లేకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని,ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర లభించడంతో పాటు సకాలంలో చెల్లింపులు చేయబడతాయని ఎమ్మెల్యే వివరించారు.రైతులు ఎలాంటి మధ్యవర్తులు,దళారులు లేకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని విక్రయించవచ్చని సూచించారు.ప్రతి రైతుకు పూర్తి సమాచారం అందించేందుకు స్థానిక అధికారులు,గ్రామ వాలంటీర్లు సమన్వయంగా పనిచేస్తున్నారని తెలిపారు.తాను ఎమ్మెల్యే అయిన తరువాత మూడు సీజన్లు గింజ కటింగ్ లేకుండా రైతులు వారి ధాన్యం కొన్నారని గుర్తు చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు రైతులు వారి ధాన్యం నుంచి క్వింటాలను 10నుంచి 15 కిలోల వరకు కొత్తబెట్టి రైతన్నను ఇబ్బందికి గురి చేశారన్నారు.ఈ నియోజకవర్గం ఈ వేసంగి లో కూడా ప్రజా ప్రభుత్వం సహకారంతో ప్రతి పంటకు సాగు నీరు అందించాలన్నారు.

# వినియోగంలోకి రాని క్వార్టర్లు

**- ఖాళీగా 167 క్వార్టర్లకూ దరఖాస్తు చేసుకున్నది 31 మందే**

**రామగిరి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :**సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియాలో క్వాటర్ల కేటాయింపులో 167 ఖాళీ క్వార్టర్లు ఉన్నాయని ప్రకటించినప్పటికీ, వాస్తవంగా నివాసయోగ్యంగా ఎన్ని ఉన్నాయన్నావి స్పష్టత లేదు. శుక్రవారం ఆర్జీ-3 ఏరియాలో జీఎం నరేంద్ర.సుధాకర్ రావు ఆదేశాల మేరకు నిర్వహించిన క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్లో167 క్వాటర్ల కౌన్సిలింగ్కు 31 మంది ఉద్యోగులు మాత్రమే దరఖాస్తు చేయగా, వారిలో కేవలం 10 మంది మాత్రమే క్వార్టర్లు ఎంపిక చేసుకున్నారు. దీనివల్ల క్వాటర్లలో నివాసం పై ఉద్యోగులలో ఆసక్తి లోపించిందని స్పష్టమవుతుంది. ఖాళీగా ఉన్న క్వార్టర్లలో చాలావరకు శిథిల స్థితిలో ఉండడం, మరమ్మతులు జరగకపోవడం, విద్యుత్ వంటి ప్రాథమిక వసతుల లేకపోవడం వంటి కారణాలే ఇందుకు ప్రధానంగా లేవనేత్తుతున్నారు. అదే సమయంలో, ఆర్జీ-3 ఏరియాలోని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు సింగరేణి కార్మికుల అధికార నివాసాల్లో అక్రమంగా నివసిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. దీనిపై సంబంధిత ఉద్యోగులు అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా, ఫలితం లేదని పలువురు ఉద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ఖాళీగా ఉన్న క్వాటర్లను అర్హత కలిగిన ఉద్యోగులకు కేటాయించాల్సిన బాధ్యత అధికారులపై ఉండగా, అవి శిథిలంగా విడిచిపెట్టడమూ, మరోవైపు అక్రమంగా వాడుతున్న వారిపై చర్యలు తీసుకోకపోవడమూ తీవ్ర విమర్శలకు దారితీస్తున్నాయి. “ఖాళీ క్వార్టర్లు ఉన్నాయి” అనే గణాంకాల ప్రచారానికి భిన్నంగా, వాటిని వాస్తవంగా నివాసయోగ్యంగా మార్చే చర్యలు చేపట్టకపోవడం ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. పరిస్థితిని సమీక్షించి, తగిన చర్యలు తీసుకోవాల్సిన అక్కెర ఎంతైనా వుందని కార్మిక వర్గం నుండి విజ్ఞప్తులు వెలువెత్తుతున్నాయి.



శుక్రవారం ఆర్జీ -3 ఏరియాలో నిర్వహిస్తున్న క్వార్టర్ల కౌన్సిలింగ్

# ఎల్ఆర్ఎస్ తెచ్చిన తంటా

**వేల ప్లాట్లు నిషేధిత జాబితాలోకి...**

**రామగుండంలో ఇష్టానుసారంగా ప్రొహిబిటెడ్‌లో చేర్చిన యంత్రాంగం**

**కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలన్నీ నిషేధిత జాబితాలోనే...**

**ఆందోళన చెందుతున్న సామాన్య జనం**

**కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు**

**డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేసినా మళ్లీ అదే తంతు**

**రిజిస్ట్రేషన్లపైనా ప్రభావం**

**చేతులెత్తేస్తున్న మున్సిపల్ యంత్రాంగం**

**కోల్‌సిటీ, ఏప్రిల్ 18:** సామాన్యులకు ఎల్ఆర్ఎస్ ఇప్పుడు కొత్త తంటాను తెచ్చిపెట్టింది. పైసాపైసా పోగు చేసుకుని ఇల్లు కట్టుకుందామని కొనుగోలు చేసిన ఇంటి స్థలాలు నిషేధిత జాబితాలో చూపిస్తుండడతో సామాన్యులు లబోదిబోమంటున్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్, మున్సిపాలిటీల మధ్య సమన్వయ లోపం సామాన్యుడికి శాపంగా మారింది. ప్రభుత్వం నుంచి మార్కెట్ రేటుపై స్థలాలు కొనుగోలు చేసి కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలు, పట్టాదారుల నుంచి కొనుగోలు చేసిన భూములను సైతం గుడ్డిగా ప్రొహిబిటెడ్‌లో చేర్చారు. ఎన్టీపీసీ కృష్ణానగర్‌లో ఒక ప్రముఖ వ్యాపారి ప్రధాన రహదారి పక్కన ఉన్న స్థలం ఎఫ్‌టీఎల్‌లో పడింది. ఎన్టీపీసీకి చెందిన పాత ఆయిల్‌మిల్ ప్రాంతంలో మరో వ్యక్తి ప్లాట్ కూడా ఎఫ్‌టీఎల్‌లోనే చూపుతుంది. ఎన్టీపీసీలోని ఏవీ ఫంక్షన్‌హాల్ పక్కన గోదావరిఖనికి చెందిన ఒక ప్రముఖుడి స్థలం ప్రొహిబిటెడ్‌లో పడింది. విచారణ చేస్తే అది ఒక ప్రముఖ చిట్‌ఫండ్ కంపెనీలో షూరిటీ ఉన్నట్టు చూపుతోంది. ఆ కంపెనీ పేరే తాను వినలేదని, ఈసీ చూపినా కూడా సరికాని పరిస్థితి. అలాగే ఎఫ్‌సీఐ గౌతమినగర్‌లోని సగం ప్రాంతం ప్రొహిబిటెడ్‌లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వం 40 నుంచి 50ఏళ్ల క్రితం మార్కెట్ రేటుపై ఉద్యోగులకు, మాజీ సైనికుల హౌసింగ్ సొసైటీలకు ఇచ్చిన భూములు సైతం ప్రొహిబిటెడ్‌లో పెట్టారు. గోదావరిఖని మార్కండేయకాలనీలో చుట్టూ భవనాలు ఉండి మధ్యలో ఖాళీగా ఉన్న స్థలం కూడా ప్రొహిబిటెడ్‌లో పడింది. సింగరేణి ప్రాంతంలోని స్థలాలను ప్రభుత్వం క్రమబద్ధీకరించగా వాటిలో ఎక్కువ భాగం ప్రొహిబిటెడ్‌లోకి వెళ్లిపోయాయి. జిల్లాలో ఎల్ఆర్ఎస్ పథకం క్రితం 25,513 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో 5,735కాగా, మిగిలినవి రామగుండం నగరపాలక సంస్థతోపాటు పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ఉన్నాయి. ఈ నెల 25వేల దరఖాస్తుల్లో 4,521 దరఖాస్తులు ప్రొహిబిటెడ్ జాబితాలో ఉన్నాయి. అసైన్డ్, ప్రభుత్వం, ఇనాం, దేవాదయ, వక్ఫ్ భూములు, చెరువులు, కుంటలు, నాలాల ఎఫ్‌టీఎల్‌లు, బఫర్ జోన్ పరిధిలోని భూములు, హైటెన్షన్ వైర్ల సమీపంలోని భూములు ఇందులో ఎక్కువగా ఉన్నాయి. చెరువులు, కుంటలకు 200మీటర్ల దూరం వరకు ఉన్న భూములు సైతం ఎఫ్‌టీఎల్‌లో పెట్టారు. 16,910 దరఖాస్తులకు ఫీజు అప్రువల్ చేసి దరఖాస్తుదారులకు పంపారు. ప్రొహిబిటెడ్‌తో సంబంధం లేకుండా 3,568 దరఖాస్తులు మున్సిపల్, రెవెన్యూ, నీటి పారుదలశాఖ, ఆర్‌అండ్‌బీ తదితర శాఖల అప్రువల్ లేకుండా పెండింగ్‌లో ఉన్నాయి. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో 7,078 దరఖాస్తులు వస్తే కేవలం 3,920 దరఖాస్తులకు మాత్రమే ఫీజు అప్రువల్ ఇచ్చారు. మిగతా దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయి.

**ఇష్టానుసారంగా ప్రొహిబిటెడ్ జాబితాలోకి...**

జిల్లాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల్లో 4,521 దరఖాస్తులు ప్రొహిబిటెడ్‌లోకి వెళ్లాయి. ఇందులో కేవలం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ ఇష్టానుసారంగా ఇచ్చిన జాబితా ఆధారంగానే ప్రొహిబిటెడ్‌లో పెట్టారు. సివిల్ వివాదాల్లో కోర్టు కేసులు, తీర్పులకు అనుగుణంగానే ప్రొహిబిటెడ్‌లో పెట్టాల్సి ఉంటుంది. కానీ లీగల్ నోటీసులు ఇచ్చినా ప్రొహిబిటెడ్‌లో పెట్టారు. రామగుండం అర్బన్‌లో ఒకే తహసీల్దార్ కార్యాలయం ఉంది. ప్రస్తుతానికి ఆ తహసీల్దార్ కార్యాలయంలో పాత భూముల రికార్డులేవి అందుబాటులో ఉన్న పరిస్థితే లేదు. గతంలో సీసీఎల్ఏ, క్యాబినెట్ ఆమోదాలతో మార్కెట్ రేటుపై హౌసింగ్ సొసైటీలకు ఇచ్చిన భూముల్లో కాలనీలు సైతం వెలిశాయి. ఇల్లు కట్టుకోని వారి స్థలాలను ఇప్పుడు ప్రొహిబిటెడ్‌లో పెట్టారు.

### టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ గురించి దిశా నిర్దేశం చేసిన

# జిల్లా జెడ్పి చైర్పర్సన్ దావ వసంత



**రాయికల్ ఏప్రిల్18 ( ప్రజా జ్యోతి న్యూస్)**
రాయికల్ పట్టణ మరియు మండల ముఖ్య నాయకులతో సమావేశమై టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ గురించి దిశా నిర్దేశం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పుట్టి 24 ఏళ్లు పూర్తిచేసుకుని 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్ గారి పిలుపుమేరకు ఏప్రిల్ 27న నిర్వహించే పార్టీ రజోత్సవ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి అందరు సిద్ధంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని త్వరలోనే వారికి ప్రజలు గుణపాఠం చెప్తారు అని అన్నారు.ఏప్రిల్ 27న గ్రామ గ్రామాన పార్టీ జెండా ఎగురవేసి సన్నాహక సమావేశానికి బయలుదేరాలని అన్నారు. పెద్ద ఎత్తున జనాలు తరలివచ్చి మన జగిత్యాల నియోజకవర్గ సత్తా చాటాలని అన్నారు. అనంతరం పలు వార్డుల్లో ర్యాలీగా బయలుదేరి చలో వరంగల్ వాల్ పోస్టర్ ను స్వయంగా అంటించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అనిల్ మండల అధ్యక్షుడు మల్లేష్ కోఆర్డినేటర్ శ్రీధర్ మాజీ %సూవీజ% చైర్మన్లు రాణి సాయి ఉదయశ్రీ మండల ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు మండల మహిళా అధ్యక్షురాలు స్పందన నాయకులు మాజీ కౌన్సిలర్ లు సత్య నారాయణ రాజేష్ గౌడ్ సాయి కుమార్ మాజీ సర్పంచ్లు ఎంపిటిసిలు నాయకులు మహేశ్వరరావు దొంతి నాగరాజు సురేందర్ గంగారం మహేష్ బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రేమ సహనం శాంతికి నిర్వచనం క్రీస్తు

### మానవాళి పాప పరిహార్థం క్రీస్తు సిలువ మరణం : పాస్టర్ జోజి



**జమ్మికుంట, ఏప్రిల్18( ప్రజాజ్యోతి):**
ప్రేమ సహనం శాంతికి నిర్వచనం క్రీస్తు ప్రభువు అని, ఆయన చూపించిన మార్గంలో అందరు నడుస్తూ ప్రపంచం శాంతిమయం కావాలని, క్రీస్తు బోధ నలు ప్రపంచశాంతికి దిక్సూచి అని, యేసు అనుగ్రహం అందరిపై ఉండాలని కరుణాపురం పాస్టర్ జోజి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణ పరిధిలోని మారుతీ నగర్ లో గెస్సమనే ప్రార్థన మందిరంలో గుడ్ ఫ్రైడే పర్వదినాన క్రైస్తవ సహోదరి సహోదరీమణులు ఉదయకాలము నుండి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా పాస్టర్ బోధించు మానవాళి పాప పరిహార్థం క్రీస్తు సిలువ మరణం పొందాడని, ప్రేమ, సహనం, శాంతికి నిర్వచనం యేసు క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి దిక్సూచి అని, మానవవాళికి ప్రేమ, శాంతిమార్గం చూపిన మహనీయుడు యేసుక్రీస్తు అని అన్నారు. అతడి అనుగ్రహం అందరిపైనా ఉండాలని తెలిపారు. జీసస్ బోధనలతో ప్రపంచ శాంతి మయం కావాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఏసుక్రీస్తు ప్రభువు సత్యాన్ని ఏనాడు విడనాడలేదని, తను నమ్మిన సిద్ధాంతం కోసం, తన భక్తుల కోసం ప్రాణాలు అర్పించిన గొప్పమహనీయుడని ఆయనను కొనియాడారు. క్రీస్తు బోధనలు అందరూ అవగతం చేసుకొని, సన్మార్గంలో ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. యేసు దైవత్వము సంబం ధించిన విద్యను క్రిస్టోలోజి అని పిలు స్తారని, చరిత్రకారులు మానవ చరిత్రను యేసు క్రీస్తు జీవించిన కాలాన్ని కొల మానంగా తీసుకుంటారు. క్రీస్తు జన్మించకముందు కాలాన్ని క్రీస్తుపూర్వం అని, క్రీస్తు జన్మించిన తర్వాత కాలనీ క్రీస్తుశకం అని పేర్కొంటారని వివరించారు. క్రీస్తు ప్రభువు సూచించిన మార్గంలో నడుస్తూ ప్రతి ఒక్కరి హృదయాల్లో ప్రేమ నిండాలని తెలిపారు. ప్రేమ, కరుణ, క్షమాగు ణాలను ఏసు తన జీవిత సందేశంగా మానవాళికి అందించారు.. ప్రతి మనిషి పరోపకార గుణం అలవరుచుకోకపోతే జీవితానికి అర్థం ఉండదన్నారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను ద్యానించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఇల్లందుల భద్రయ్య, వరి కొప్పుల కొండయ్య, రామనాథ, ఎర్ర సారయ్య, రమేష్, కుమార్, ఎల్ల స్వామి, మొగిలి తో పాటు క్రైస్తవ సహోదరి సహోదరులు పాల్గొన్నారు.